పత్రికాప్రకటన కాకినాడ ఆగష్టు 15, 2019.

గ్రామ వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం

జిల్లాలో గ్రామ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. గురువారం నాడు కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన 73వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా వార్డు వాలంటీర్లకు గుర్తింపు కార్డులను అందజేసి జిల్లాలో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర స్థాయిలో విజయవాడలో జరిగిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన గ్రామ వాలంటీర్ల వ్యవస్థ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా ప్రసారం చేసారు. విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన గ్రామ వాలంటీర్ల వ్యవస్థకు అనుబంధంగా అదే సమయంలో జిల్లాలోని గ్రామ వాలంటీర్ల వ్యవస్థను కలక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ నగరంలోని వార్డు వాలంటీర్లను ఉద్ధేశించి కలక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలలో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో వాలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని ప్రభుత్వ ఉద్ధేశాల మేరకు తమకు కేటాయించిన గృహాలను ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. గ్రామ సచివాలయాల ఏర్పాటు ద్వారా వార్డులు, గ్రామాల్లో సమగ్ర అభివృద్ధికి అవకాశం కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)